COMMUNIST PARTY OF INDIA (MARXIST)

ANDHRA PRADESH COMMITTEE

H.No. 27-28-12, CPI(M) State Committee Office
Yamalavari Street, Governor Pet, Vijayawada -2
☎ 0866 - 2577202, Fax: 0866 - 2577203
E-mail: cpimap@gmail.com

విజయవాడ,

తేది : 04 మే, 2019

శ్రీయుత యల్.వి.సుబ్రమణ్యంగారు,
ప్రధాన కార్యదర్శి,
ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం,
అమరావతి.

ఆర్యా!

**విషయం :** **పర్యావరణ పరిరక్షణకు గ్రీన్ ట్రిబ్యునల్ ఆదేశాల అమలుకు రాష్ట్రంలో చర్యలు చేపట్టాలని కోరుతూ...**

రాష్ట్రంలో, ప్రత్యేకంగా పట్టణాలలో కాలుష్య నివారణకు నేషనల్ గ్రీన్ ట్రిబ్యునల్ (NGT) ఇచ్చిన ఆదేశాల నేపధ్యంలో రాష్ట్ర ప్రభుత్వం పర్యావరణ పరిరక్షణకు ప్రత్యేక చర్యలు చేపట్టాలని కోరుతున్నాము. మీరు కూడా NGT విచారణలో పాల్గొన్న సందర్భంగా వారికి హామీ ఇచ్చారు. మార్కెట్ రిఫార్మ్స్ వేగంగా అమలు జరుపుతున్న తరుణంలో ఈ సమస్యకు ఎంతో ప్రాధాన్యత ఉందని మేము భావిస్తున్నాము. ప్రభుత్వ రంగం స్థానే ప్రైవేటు రంగం నగర పాలనలో పెరుగుతున్న నేపధ్యంలో పట్టణాల్లో పర్యావరణం పూర్తిగా నిర్లక్ష్యం చేయబడుతోంది. ఈ కాలుష్యం నగరాల్లో అనేక రకాల విషజ్వరాలు, కిడ్నీ, ఊపిరితిత్తుల సంబంధిత వ్యాధులకు దారితీస్తోంది. మానవ మనుగడకి పట్టణాల్లో ప్రమాదం ఏర్పడుతోంది. సంకుచిత రాజకీయ ప్రయోజనాల రీత్యా ప్రభుత్వాలు పర్యావరణాన్ని నిర్లక్ష్యం చేయడం తగదు. మంచినీటి కాలుష్యం, పారిశుద్ధ్య లేమి, నీటి వనరుల కలుషితం అత్యంత ప్రాధాన్యతా అంశాలుగా ముందుకు వచ్చాయి.

అభివృద్ధి పేరుతోను, వేగంగా పట్టణీకరణను ప్రోత్సహించడంతోను ఈ సమస్యలు రాష్ట్రంలో తీవ్ర సమస్యలుగా ముందుకు వచ్చాయి. నివారణకు ఈ క్రింది చర్యలు చేపట్టాలని కోరుతున్నాము.

**(ఎ)**(1) పర్యావరణం పరిరక్షణ పూర్తిగా ప్రభుత్వ బాధ్యతగా గుర్తించాలి. తగినన్ని నిధులు కేటాయించాలి.

(2) శుద్ధి చేసిన జలాలతో మంచినీటి కొరతను తీర్చాలి. తగినన్ని సీవరేజి ప్లాంట్‌లను ఏర్పరచి శుద్ధి చేసిన జలాలను మాత్రమే బయటకు వదలాలి.

(3) కాలువలు, నదుల నీటి వనరులను కాలుష్యం నుండి కాపాడాలి.

(4) ఇసుక మాఫియాను అరికట్టాలి. నదుల్లో ఇసుక విచ్చలవిడి తవ్వకాలను నివారించాలి. పర్యావరణ పరిరక్షణకు ప్రాధాన్యతనివ్వాలి.

(5) భూగర్భ జలాల కమర్షియల్ వినియోగాన్ని అరికట్టాలి. కాలుష్యం నుండి కాపాడాలి. జలవనరుల దుర్వినియోగం నివారణ, ప్రభుత్వ బాధ్యతగా గుర్తించి ప్రత్యేక చట్టం తేవాలి.

**(బి)** (1) డంపింగ్ యార్డులు శాస్త్రీయమైన పద్ధతిలో జనావాసాలకు దూరంగా ఏర్పరచాలి. నిర్దిష్ట కాలంలో దీన్ని అమలు పరచాలి.

(2) భూగర్భ డ్రైనేజి ప్రతి మున్సిపాలిటీలో నిర్దిష్ట కాలవ్యవధిలో ఏర్పాటుకు ప్రభుత్వం ప్రణాళిక ప్రకటించాలి.

(3) కాలనీలు ఏర్పాటుకు ముందే మురుగు స్టార్మ్ వాటర్ డ్రెయిన్స్, కాల్వలు విడివిడిగా ఏర్పాటు చేయాలి. లే అవుట్‌ల ఏర్పాట్లో టౌన్ ప్లానింగ్ రూల్స్ విధిగా అమలు పర్చాలి.

(4) ప్రభుత్వ, ప్రైవేటు ఖాళీ స్థలాలు మురుగు స్థావరాలుగా మారిన నేపథ్యంలో నిర్దిష్టమైన నిబంధనలు రూపొందించి వీటిని నివారించాలి. మురుగును నివారించి పారిశుద్ధ్యాన్ని కాపాడాలి.

(5) ప్రతి పట్టణంలోను తగినన్ని సీవరేజి ప్లాంట్లు నిర్దిష్ట కాలవ్యవధిలో నిర్మించాలి.

(6) పార్కులు, క్రీడా మైదానాలు మున్సిపల్ యాక్ట్ ప్రకారం ఏర్పాటు చేయాలి. ఉన్నవాటిని కాపాడాలి.

(7) నగరాల్లో వాహన కాలుష్యం, గాలి కాలుష్యం ప్రధానం. పెట్రోలియం ఇంధనం స్థానంలో ప్రత్యామ్నాయ మార్గాలు అమల్లోకి తేవాలి. ట్రాఫిక్ జామ్‌లు నివారించడానికి చర్యలు చేపట్టి గాలిలో కాలుష్యాన్ని తగ్గించాలి.

(8) నిత్యావసర వస్తువుల ధరల పెరుగుదలతో ఆహార పదార్థాల కల్తీ తీవ్రమయ్యింది. కట్టుదిట్టమైన చర్యల ద్వారా ఆహార పదార్థాల కల్తీని నివారించడానికి కఠినమైన చర్యలతో కూడిన చట్టం తేవాలి.

అభివందనములతో...

**(పెనుమల్లి మధు)**
రాష్ట్ర కార్యదర్శి